తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
09 నవంబర్ 2025
పేజీలు : 10



## కపాస్ కిసాన్ యాప్‌తో

# రైతులకు తిప్పలు



- సీసీఐ కొత్త నిబంధన వల్ల నష్టాలు
- పాత పద్ధతితోనే సీసీఐ కొనుగోలు చేయాలి
- పత్తి రైతులకు నష్టం కలిగిస్తే ఆందోళన చేస్తాం
- కంకోల్ టోల్ ప్లాజా వద్ద రైతులు ఆందోళన
- బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం రైతులకు మద్దతు

**సంగారెడ్డి, నవంబర్ 08 (జనం సాక్షి)**

కిసాన్ యాప్‌తో రైతులు పండించిన తెల్ల బంగారాన్ని విక్రయించుకునేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కష్టపడిన సొమ్ము దళారీల పాలయ్యేదని రైతులు పూర్తిగా నష్ట పోయేవారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి రైతులు దళారీలను ఆశ్రయించకుండా పత్తిని అమ్ముకోవడానికి 'కపాస్ కిసానాయాప్'ను తీసువచ్చింది. ఈ యాప్‌తో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని పాత పద్ధతితోనే మిగతా 7లో..



కబ్జా భూమిలో నిర్మించిన ఇల్లు

## అమీన్‌పూర్‌లో మళ్లీ రెచ్చిపోయిన కబ్జాదారులు

**పరిశీలనకు వచ్చిన తహశీల్దార్‌ను కిందపడేసిన వైనం**

**విలేకరిపై దౌర్జన్యం.. తెల్లవారుజామున ఇంట్లోకి చొరబడి బీభత్సం**

**కర్రలు, రాళ్లతో విలేకరితో పాటు కుటుంబ సభ్యులపైనా దాడి**

**దాడులు అరికట్టాలని సీఐకి పటాన్‌చెరు జర్నలిస్టు అసోసియేషన్ వినతి**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 8 (జనంసాక్షి)**





అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో భూ కబ్జాదారులు తరచూ రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కబ్జాలు చేయడంతో పాటు అడ్డొచ్చిన వారెవరైనా దాడులకు తెగబడుతున్నారు. తాజాగా సర్కారు భూముల్లో నిర్మాణాలు చేస్తున్నారని పరిశీలనకు వచ్చిన తహశీల్దార్, వార్తా కవరేజీకి వచ్చిన విలేకరిపై దాడులకు దిగారు. తహసీల్దార్‌ను కిందపడేసిన కబ్జాదారులు.. విలేకరి ఇంట్లోకి తెల్లవారుజామున చొరబడి, కిటీకీలు, తలుపులు ధ్వంసం చేశారు. కర్రలు, రాళ్లతో కుటుంబ సభ్యులందరిపైనా దాడి చేశారు. వివరాల్లో కెళ్తే.. అమీన్‌పూర్ పట్టణంలోని సర్వేనెంబర్ 630లో కబ్జాదారుడు మధు ప్రభుత్వ భూమిని కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేశారు. మిగతా 5లో..

## ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యం

ఒకానొక సమయంలో ఆసియా ఖండంలోనే ఏపీఎస్ ఆర్టీసీ అగ్రగామి. అనునిత్యం కోట్లాది ప్రయాణి కులకు సేవలందించిన ఘనత ఆర్టీసీది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడం, ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు ప్రతిరోజు ఉదయం వాహన చోదకులతో ప్రతిజ్ఞ చేయిస్తాం. వాహన చోదకులు ఏమాత్రం ఆర్టీసీ నియమ, నిబంధనలను ఉల్లంఘించి ప్రయాణికుల ఆస్తి, ప్రాణనష్టం కలిగిస్తే తక్షణమే విచారణ చేపట్టి, అలాంటి వారిపై సస్పెన్షన్ వేటు వేస్తాం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన డీలక్స్ బస్సులు ఖేడ్ మీదుగా రాకపోకలు సాగించడం, ఉచిత ప్రయాణాలతో ఖేడ్ డిపో నష్టాల్లో కూరుకుపో యిందని, ఒకప్పుడు రాష్ట్రంలోనే ఉన్నతమైన సేవలు అందించి, కలెక్షన్లో అగ్రగామిగా నిలిచిన డిపో ప్రస్తుతం నష్టాలతో సతమతమవుతొందని నారాయణ ఖేడ్ డిపో మేనేజర్ వీవీ సాయి సుబ్రమణ్యం స్పష్టం చేశారు. పక్షం రోజుల క్రితం నారాయణఖేడ్ డిపో మేనేజర్ గా విధుల్లో చేరిన సుబ్రమణ్యంతో.."జనం సాక్షి" ముఖాముఖి..!

- డ్రైవర్లు నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ వేటు
- డీలక్స్ బస్సులు, ఉచిత ప్రయాణంతో నష్టాల్లో ఖేడ్ ఆర్టీసీ
- న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్ లో సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు
- నారాయణఖేడ్ డిపో మేనేజర్ వీవీ సాయి సుబ్రమణ్యం
- ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్‌తో "జనం సాక్షి" ముఖాముఖి..!



**న్యాల్ కల్, నవంబర్ 08 (జనం సాక్షి) :**

**"జనం సాక్షి"...మీ కుటుంబ నేపథ్యం, ఏఏ డీపోలో విధులు నిర్వహించారు ?**

**డీపో మేనేజర్...**

పుట్టుకతోనే స్వస్థలం హైదరాబాద్. రాష్ట్రంలోని మహబూబ్ నగర్ , రంగారెడ్డి, గద్వాల్, హైదరాబాద్ 2, చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తూ.. పదోన్నతి పై అక్టోబర్ 17న, నారాయణఖేడ్ డిపో మేనేజర్‌గా విధుల్లో చేరాను. మరో రెండున్నర సంవత్సరాల అనంతరం పదవి విరమణ పొందనున్నాను.

**"జనం సాక్షి"... మీ పరిధిలో ఆర్టీసీ ప్రాంగణాలు ఎన్ని, ప్రయాణికుల కోసం సౌకర్యాలు ఎలా ఉన్నాయి ?**

**డిపో మేనేజర్...**

నారాయణఖేడ్ డిపో పరిధిలో.. నారాయణఖేడ్, న్యాల్ కల్, కంగ్టి, జోగిపేట, పెద్ద శంకరంపేట, కల్హేర్ పుర పాలక, మండల కేంద్రాల్లో ఆర్టీసీ ప్రాంగణాలున్నాయి. ఇటీవలే న్యాల్ కల్, కల్హేర్ ప్రాంగణాలు మినహా మిగిలిన ప్రాంగణాలను నేరుగా పరిశీలించాను. సమస్యలను గుర్తించాను. సమస్యల పరిష్కారానికి జిల్లా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకవెళ్లి సమస్యలను పరిష్కరిస్తాం.

**"జనం సాక్షి"... డిపో పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు బస్సులు ఎన్ని ఉన్నాయి. వాటి సేవలు ఎక్కడెక్కడ కొనసాగుతున్నాయి ?**

**డిపో మేనేజర్...**

ఖేడ్ డిపోలో 58 ప్రభుత్వ,12 ప్రైవేట్ బస్సులు ఉన్నాయి. 58 ప్రభుత్వ బస్సుల్లో 12 డీలక్స్ బస్సులు కొనసాగుతున్నాయి. నారాయణఖేడ్, న్యాల్‌కల్ మీదుగా జహీరాబాద్‌కు 8, న్యాల్ కల్ మీదుగా బీదర్‌కు ఓ బస్సును కొనసాగిస్తున్నాం. మిగిలిన బస్సులను ప్రయాణి కులు, విద్యార్థినుల సౌకర్యార్థం పెద్ద శంకరంపేట, సంగారెడ్డి మీదుగా హైదరాబాద్, తదితర ప్రాంతాల రాకపోకలను కొనసాగిస్తున్నాం. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు చెందిన డీలక్స్, ఇతర బస్సులు నారాయణఖేడ్ డిపో పరిధిలో రాకపోకలు సాగించడం, ఉచిత ప్రయాణాల కారణంగా డిపో ప్రస్తుతం నష్టాల్లో ఉంది.

**"జనం సాక్షి"...**

**న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్‌ను దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం నిర్మాణం చేపట్టారు. కనీస సౌకర్యాలు.. శౌచలయాలు, విద్యుత్తు, త్రాగునీరు, అసంపూర్తిగా ప్రహరీ నిర్మాణం, మరుగుదొడ్లు, ఆర్టీసీ స్థలం ఆక్రమణ, తదితర సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారు ?**

**డిపో మేనేజర్...**

అతి త్వరలోనే న్యాల్ కల్ ఆర్టీసీ ప్రాంగణాన్ని పరిశీలిస్తాను. ప్రాంగణంలో నెలకొన్న సమస్యలను నేరుగా పరిశీలించి ప్రభుత్వం, ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం. ప్రయాణికులకు కనీస సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

**"జనం సాక్షి"...**

**అరగంట, గంట వ్యవధిలో 2,3,4,5 బస్సులు ఒకదాని వెంట ఒకటి రాకపోకలు సాగిస్తుంటాయి. కొందరు డ్రైవర్ల నిర్లక్ష్యంతో న్యాల్ కల్ ఆర్టీసీ ప్రాంగణంలోకి రాకుండానే జహీరాబాద్ - నారాయణఖేడ్‌కు రాకపోకలు సాగిస్తుంటారు ?**

**డిపో మేనేజర్....**

న్యాల్ కల్ మీదుగా జహీరాబాద్, బీదర్‌కు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా న్యాల్ కల్ ప్రాంగణంలోకి రాకపోకలు కొన సాగించాల్సిందే. లేనియెడల అట్టి డ్రైవర్లపై చర్యలు తీసుకుంటాం. సమయపాలన తప్పనిసరిగా పాటించేందుకు దృష్టి సారిస్తాం. ఆర్టీసీ నిబంధనలను ఉల్లంఘిస్తే అట్టి డ్రైవర్లు, కండక్టర్లపై చర్యలు తప్పవు. న్యాల్ కల్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ను త్వరలోనే ఇంజనీరింగ్ అధికారులతో సర్వే చేపట్టి, ఆక్రమణలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుంటాం.

## దాతృత్వం చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి

**ఉర్కొండ నవంబర్ 08, (జనం సాక్షి)**

ఊరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకోజి మరోసారి సేవా గుణాన్ని చాటుకున్నారు. మండలంలో ప్రసిద్ధిగాంచిన అభయాంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లే దారిలో ఊరుకొండ - ఊరుకొండ గ్రామాల మధ్యలో కొండ పక్కన మలుపు దగ్గర చెట్లు ,పిచ్చి మొక్కలు ఉండటంతో తన సొంత నిధులతో జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. ఆలయానికి వచ్చే భక్తులు హెడ్ కానిస్టేబుల్ వెంకోజికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలో ఉన్నారు అని తన దృష్టికి వచ్చిన వెంటనే వాళ్లకు తనకు తోచినంత డబ్బు, సరుకులు ఇచ్చి ఆదుకుంటున్నారు. ఒకపక్క తన విధి నిర్వహణలో మంచి పేరు సంపాదించుకుంటూనే, మండలంలో నిరుపేదలకు తన వంతు సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతూ శభాష్ అనిపించుకుంటున్నారు హెడ్ కానిస్టేబుల్ వెంకోజీ.



## జివో 34ను అమలు చేయాలని 10న ధర్నా

**కృష్ణ, నవంబర్ 8 (జనం సాక్షి) :**

వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖ మార్చాలని జీవో నెంబర్ 34 ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల, ముందు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు కృష్ణ మండల్ ఎంపిఆర్‌డి సంఘం ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్లు ను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ నారాయణపేట కలెక్టరేట్ల ముందు సోమవారం జరిగే ధర్నాలో జిల్లాలోని దివ్యాంగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల్ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి వెంకటేష్, సంఘ సభ్యులంద రూ రాము, హేమలత, గుండప్ప, హనీఫ్, షేక్‌నవాబ్ తదితరులు పాల్గొన్నారు.






## 16న గీతా జయంతి భగవద్గీత కంఠస్థ పోటీలు

**మక్తల్, నవంబర్ 08 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈనెల 16న గీతా జయంతి సందర్భంగా విద్యార్థులకు 5 స్థాయిల్లో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు విహెచ్‌పి ప్రఖండ అధ్యక్షులు కె.సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ భీమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత కంఠస్థ పోటీలు మక్తల్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయి- సత్య సాయి దేవాలయంలో ఈనెల16న ఆది వారం రోజు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ పోటీలలో మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొనాల్సిందిగా కోరారు. విద్యార్థులు భగవద్గీతలోని 6వ అధ్యాయం %-% ఆత్మ సన్యాసయోగంలోని శ్లోకాలు కంఠస్థంగా చెప్పవలసి ఉంటుందన్నారు. ప్రతి పాఠశాల, కళాశాల నుండి ప్రతి స్థాయిలో ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందన్నారు. విద్యార్థులను ఆయా పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు తమ వెంట తీసుకొని రావాలన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు 9966703040, 8019249123, 9182689206, 8520026647 మొబైల్ నెంబర్లను సంప్రదించాల్సిందిగా వారు సూచించారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి మల్లికార్జున్, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, సప్తాయి క్ మిలన్ సంయోజక్ పారశురాం పాల్గొన్నారు.



# ప్రజల మన్ననలను పొందేలా పని చేయాలి : సిఐ

**వనపర్తి బ్యూరో నవంబర్ 8 జనంసాక్షి**

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సిఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ,సివిల్ పోలీస్ సిబ్బందికి సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్,సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం,నడక ఏదో ఒకటి చేయాలని, సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు. రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవాలని సీఐ తెలిపారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయో గపడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు,నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు. సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు. ఈ పరేడ్ లో వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్ ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు,శ్రీనివాస్,అన్ని పోలీస్టేషన్ల కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా

**ఉర్కొండ నవంబర్ 8 (జనం సాక్షి)**

డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపితే బండి సీజ్ తో పాటు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణదేవ వాహన దారులకు హెచ్చరించారు. ఊరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కల్వకుర్తి కోర్టు జడ్జి కావ్య జరిమానా విధించడం జరిగిందని ఎస్సై కృష్ణదేవ తెలిపారు. మండలంలోని రామ్ రెడ్డి పల్లికి చెందిన సాంబ మల్లేష్‌కు 1000, మాదారం గ్రామానికి చెందినకు 1100, రాంరెడ్డిపల్లి గ్రామనికి చెందిన శేఖర్ రెడ్డికి 1100 ముచ్చర్లపల్లి గ్రామనికి చెందిన ఏ మల్లయ్యకు జరిమానా 1200 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**శ్రీరంగాపూర్ నవంబర్ 8 జనం సాక్షి :** శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన బోలమోని వెంకటేష్ అనే వ్యక్తి ఈరోజు ఉదయం చేపలు పట్టుటకు అని రంగసముద్రం గేట్ల దగ్గరికి వెళ్లి ఉదయం అందాజ ఐదు గంటల సమయంలో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు అతని కాళ్ళకు చేపల వల చుట్టుకొని నీటిలో మునిగి అక్కడికక్కడే చనిపోయినాడు. ఇట్టి విషయంపై అతని తండ్రి అయిన బోల్లమోని పెద్ద రంగన్న ఫిర్యాది మేరకు ఎస్సై హిమబిందు ,ఎఫ్ఐఆర్ నమోదు చేయనైనది పోస్టార్టం చేసి డెడ్ బాడీని మృతుని కి కుటుంబానికి అప్పజెప్పారు.

## గద్వాల మాజీ ఎమ్మెల్యే డి.కె.సత్య రెడ్డికి ఘనంగా నివాళులు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 8 (జనం సాక్షి) :** గద్వాల పట్టణ ంలోని ఎస్పీ ఈవెంట్ హాల్ దగ్గర మాజీ శాసన సభ్యులు డికె. భరత సింహ రెడ్డి తండ్రి డి.కె.సత్య రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారము వారీ సమాధి వద్ద పులమాల వేసి నివాళులర్పించిన అనంతరం పాత బస్టాండ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డి.కె.భరత సింహ రెడ్డి బిజెపి నాయకులు.



# 17న ఢిల్లీలో దళిత ఆత్మగౌరవ ర్యాలీ



– ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్

**కల్వకుర్తి నవంబర్ 8(జనం సాక్షి)**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్, గవాయ్‌పై అక్టోబర్ 6న జరిగిన దాడి ఘటనపై ఇప్పటికీ చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం దుర దృష్టకరమని ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ మండిపడ్డారు. కల్వ కుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితుడు అయినందుకె జస్టిస్ గవాయ్ పై దాడి జరిగింది దేశ రాజధానిలోనే ఈ ఘటన జరిగిన పోలీసులు న్యాయవ్యవస్థ హక్కుల సంఘాలు ఇప్పటికీ, సుమోటోగా స్పందించ కపోవడం విస్మాయం కలిగిస్తోంది అని అన్నారు. ధర్మం విశ్వాసాల పేరుతో జరిగే ఈ రకమైన దాడులపై కేసులు నమోదు చేయడం లేదు అని నిందితులకు శిక్షలు లేదు అంటే మరింత ప్రమాదకర ఘటనలు జరుగుతాయి అన్నారు. కేంద్ర ఢిల్లీ ప్రభుత్వాలు సైతం తగిన చర్యలు తీసుకోలేదు అని దళితులపై జరుగుతున్న వివక్ష అణిచివేతను ఎదుర్కొ నేందుకే ఈ నెల 17న హాలో విద్యార్థి చలో ఢిల్లీ నినాదంతో లక్షలాది మందితో అఖిల భారత దళిత ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించ బోతున్నాం అంటూ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ మాదిగ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ బుక్కపురం మహేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొయ్యల భరత్, ఎం ఎస్ ఎఫ్ కల్వకుర్తి మండల అధ్యక్షులు దేవరాజ్, వినోద్ శేఖర్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి నవంబర్ 8(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలో డిడబ్ల్యూఓ పిబిఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్ర మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరుపుక న్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమ నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఒక క్వింటాల్ బియ్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి నూనె కందిపప్పును వృద్ధులకు అందజే శారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు సమకూర్చిన పండ్లను వారు వృద్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, మార్కెట్ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి కొండల్, నాయకులు షాన్ వాజ్ ఖాన్ గోరటి శ్రీనివాసులు, రవీందర్ , పాండురంగారెడ్డి, చిత్తారి శీను, హరిదాసు, జమ్ముల శ్రీకాంత్, ప్రవీణ్, భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ ,శేఖర్, రామకృష్ణ, చంద్రయ్య, మహేందర్, శ్రీశైలం ,వంశీ, పరుశరామ్ ,మహిళా నాయకురాలు రేష్మ బేగం, రెహానా, రజిత పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడలకు శివకుమార్ ఎంపిక



**మక్తల్, నవంబర్ 08 (జనంసాక్షి)**
మక్తల్ మండలం కర్ని గ్రామానికి చెందిన కొండ పల్లి శివకుమార్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు ఎంపికైనట్లు పాఠశాల పిడి బి. రూప తెలిపారు. శివకుమార్ మక్తల్ మండలం లోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. శివకుమార్ క్రీడలపై మక్కువ పెంచుకొని పాఠశాల పిడి బీ.రూప దగ్గర షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ పొందాడు.

సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని మూడో స్థానం పొంది, జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి బి. రూప తెలిపారు.

జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన శివకుమార్ ఈనెల 7 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ గజియాబాద్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో తెలంగాణ జట్టు తరఫున ఆడుతున్నాడని ఆమె సంతోషాన్ని వ్యక్తపరిచారు.

జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన కొండపల్లి శివకుమార్ ను, అందుకు కృషిచేసిన పిడి బి .రూపను, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య. ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యాంజనేయులు, రమేష్ కుమార్, పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు.

## 31వ వార్డు పార్కులపై నిర్లక్ష్యం ఎందుకు..

- టిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీ ఆరోపణ





**వనపర్తి బ్యూరో నవంబర్ 8 జనంసాక్షి**
ఉమ్మడి జిల్లాలో రోజు రోజుకు విస్తరించిపోతున్న వనపర్తి మున్సిపాలిటీ, అభివృద్ధిలో వెనుకబడి పోతుందని 31వ వార్డు సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కేడీఆర్ పార్కు అభివృద్ధికి నోచు కోక అధ్వానంగా తయారవుతుందని వనపర్తి టిఆ ర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పార్కుల అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రస్తుత టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి హయాంలో పార్కులను ఎంతో అభివృద్ధి చేశారని ఆ తర్వాత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధితోపాటు పట్టణ మున్సిపాలిటీని సుందరీ కరణ చేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కాలం గడిచినా కూడా 31 వ వార్డు లో గల పార్కులను గాలికి వదిలిపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 31 వ వార్డు లో గత 15 సంవత్సరాలు మూడు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారని కానీ పార్కుల అభివృద్ధితో పాటు 31 వ వార్డు లోని అనేక సమస్యలు ఆవిష్కృతంగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. 3 భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కాలనీ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఈ పార్కును వెంటనే అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముందు చూపుతో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలో చేసిన కృషి ప్రత్యేక శ్రద్ధ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా 31 వ వార్డు పార్కును వెంటనే కాలనీ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆ పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని విద్యార్థులకు అవసరమైన వ్యాయామ పరికరాలు పార్కులో నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు.



## స్కూలు ప్రవేశ ద్వారం దగ్గర దెబ్బతిన్న రోడ్డు

జనం సాక్షి పత్రిక కథనానికి స్పందన

సేవాగుణం చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి




స్కూలు ప్రవేశ ద్వారం దగ్గర దెబ్బతిన్న రోడ్డు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు
జనంసాక్షి 08 Nov 2025 - Page 2 https://epaper.janamsakshi.org/clip/415773

**ఊరుకొండ నవంబర్ 08 (జనం సాక్షి)**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉరుకొండ మండలంలోని ఉరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రవేశ ద్వారం దగ్గర రోడ్డు పూర్తిగా గుంతల మాయమైందనీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రమాదాన్ని కలిగిస్తుందనీ, స్కూలు విద్యార్థులు రోడ్డు దెబ్బతినడం వల్ల ప్రమాదాలను ఎదుర్కొంటున్నారనీ ముఖ్యంగా వర్షాకాలంలో పాడైన రోడ్ల వల్ల చాలామంది పిల్లలు జారిపోవడం, గాయపడడం ఎక్కువగా జరుగుతుందనీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయాన్ని జనం సాక్షి పత్రికలో ప్రచురణ అయింది. స్థానిక ప్రజాప్రతినిధులు కానీ అధికారులు గానీ స్పందించకపోవడంతో ఈ విష యాన్ని జనం సాక్షి పత్రికలో చూసి చలించిపోయిన ఉర్కొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకోజి జెసిబి, ట్రక్టర్ల సహాయంతో ఊరుకొండ పేట ఉన్నత పాఠశాల ప్రవేశ ద్వారం దగ్గర ఉన్న గుంతలని పూడ్చి వేయడం జరిగింది. గుంతలు పూర్తి సమస్యను పరిష్కరించడంతో హెడ్ కానిస్టేబుల్ వెంకోజిని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా సత్యసాయి బాబా జయంతి వేడుకలు



**నారాయణపేట నవంబర్ 8(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో శనివారం సాయిబాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,భజనలు చేశారు. అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి పేదలకు చీరలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు మల్లికార్జున,చిట్టెంమాధవరెడ్డి,జీ.సత్యం,డి.శివరాజ్,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల వినోద్ కుమార్,శ్రీనివాస్ కమలాపూర్ పాల్గొన్నారు.



## ఘనంగా కనకదాస్ జయంతి వేడుకలు



**కృష్ణ నవంబర్ 8 (జనం సాక్షి ):** కృష్ణ మండల కేంద్రంలో కురుమ యాదవుల ఆరాధ్య గురువు శ్రీ కనకదాస 538వ జయంతి వేడుకలను శనివారం పూల మాల వేసి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కనకదాసు సమానత్వం, భక్తి, మానవతా విలువలకు ప్రతీక అని, ఆయన బోధనలు నేటికీ స్ఫూర్తిదాయకమని ,కనకదాసులు చూపిన మార్గంలో నడిచి పదిమందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సంఘం నాయకులు , బర్మానోళ్ల సురేష్ప మాలింగప్ప, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గురుజాల్ శివరాజ్ పటేల్, పూర్ణిమ పటేల్ తాలూకా ఉపాధ్యక్ష రాజు, ఉప సర్పంచ్ రాజు,రెడ్డి ఉప సర్పంచ్బీరప్ప మహాదేవప్ప మాలప్ప బాలప్ప లింగప్ప, లక్ష్మణ లింగప్ప దేవప్ప సురేష్ శేఖర్ కృష్ణ మండలంలో అన్ని గ్రామాల కురువ సంఘ నాయకులు మాదాసి కురువమాదారి కురువ కుల పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు పేటలో మాతామానికేశ్వరి సప్తమ వార్షికోత్సవ వేడుక

**నారాయణపేట నవంబర్ 8(జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పగిడిమర్రి రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ వీరధర్మజ మాణికేశ్వరి మాత ఆశ్రమం సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 9న ఆశ్రమంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సప్తమ వార్షికోత్సవ పూజా కార్యక్రమం ,ధ్వజారోహణం,గోమాత పూజ,నాగ సింహాసన అభిషేకం,అమ్మవారి పాదుకల అభిషేకంమహా గాయత్రి యజ్ఞం,మహా మంగళ హారతి, కార్తీక దీపోత్సవం,తీర్థ ప్రసాద, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రలు కావాలని కోరారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**వీపనగండ్ల, నవంబర్ 8 (జనం సాక్షి)**
వీపనగండ్ల గ్రామానికి చెందిన కొట్టం పెద్ద మౌలాలి శుక్రవారం ఉదయం చేపల వేటకు వెళ్లి చేపల వల కాళ్లకు చుట్టుకొని మృతి చెందారని స్థానిక ఎస్సై కె.రాణ్ణి తెలిపారు.స్థానిక ఎస్సై, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం చేపల వేటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో బీమా కాల్వ దగ్గర కుటుంబ సభ్యులు వెతకగా వస్త్రాలు కనిపించగా చుట్టుపక్కల వెతుకుతుండగా శనివారం ఉదయం బీమా కాలువలో మృతుని శవం తేలుతుండగా కనిపించిందని తెలిపారు.కుటుంబ సభ్యులు, మృతుని భార్య కొట్టం అలివేల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై కే.రాణ్ణి తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**రాజా పూర్,నవంబర్ 8(జనంసాక్షి) :** మండల పరిధిలో గల మల్లేపల్లి గ్రామ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బీసీ సంఘం పెద్దల ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు. మండల బిసి నియామక సంఘం సభ్యులు శ్రీశైలం యాదవ్, కత్తెర కృష్ణయ్య వనపర్తి నరహరి సింగిల్ విండో డైరెక్టర్ తక్కనపల్లి రాజు బీసీ యువ నాయకులు పలేమోని లింగం, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, పండ్ల నరసింహులు రామకృష్ణ,అశోక్,జెనిగెల శేఖర్ యాదవ్,యాదగిరి గౌడ్ సున్నం యాదయ్య తదితర పెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.



# లోక కళ్యాణం కోసం మహాపాద యాత్ర

**సదాశివపేట నుండి తంగడపల్లి వరకు పాదయాత్ర**
**హాజరుకానున్న మహాస్వాములు, ప్రముఖులు**
**కార్తీకమాస వన భోజనాలకు భారీగా తరలి రండి**
**వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు**



**సంగారెడ్డి, నవంబర్ 08 (జనం సాక్షి)**
కార్తీక మాసం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం సార్వజనిక మహాపాద యాత్ర నిర్వహించడం జరుగుతుందని వీరశైవ లింగా యత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిం లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింలు మాట్లాడు తూ ఈనెల 9 ఆదివారం ఉదయం 7:30 గంటల కు కార్తీక మాసం పురస్కరించుకొని లోక కళ్యా ణం కోసం సార్వజనిక మహా పాదయాత్ర నిర్వహి స్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని శ్రీ బసవేశ్వర ఆలయం నుండి సదా శివపేట మండలంలోని తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర క్షేత్రం శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం జంగమ య్య గుట్ట వరకు పాద యాత్ర కొనసాగుతుందని తెలిపారు. అనంతరం కార్తీక వనభోజనాలు నిర్వహించడం జరుగుతుం దని ఈ కార్యక్రమానికి జిల్లాలోని వీరశైవ లింగా యత్ లు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావా లని పిలుపునిచ్చారు.

అంతకు ముందు ఆశ్రమ ంలో గురువుల సాన్నిధ్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మహాస్వామి ఆశీర్వచనాలు తీసుకొని తదుపరి కార్తీక మాసం వన భోజనాలు నిర్వహిం చడం జరుగుతుం దన్నారు.

వన భోజనాల అనం తరం పిల్లలకు, మహిళలకు వివిధ సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొం దిన వారికి బహుమతులు బహూకరిం చనున్నట్లు తెలిపారు. సాయంత్రం పెద్ద ఎత్తున కార్తీక దీపోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్, ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవు తున్నట్లు తెలిపారు. వీరశైవ లింగా యత్ సమా జం నాయకులు గంధిగా రాజు, పట్లోళ్ల శివకు మార్, రామోజీ నవీన్, పట్లోళ్ల నాగేశ్వర్, ఏదుల సంగమేశ్వర్ , భవానీ ప్రసాద్ పాల్గొన్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**ఉర్కొండ నవంబర్ 08, ( జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక మాసం శనివారం కావడంతో భక్తుల రద్దీ నెల కొంది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. అర్చకులు తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకంతో ప్రత్యే క పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనం కల్పించారు. భక్తులు పోటెత్తడంతో స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్‌లో గంటల కొద్ది నిలబడాల్సి వచ్చింది. భక్తు లు స్వామి వారి మొక్కులు చెల్లించుకొని సామూహిక వ్రతాలు నిర్వహించి అన్న దానం చేశారు. భక్తుల కోలాహలం మధ్య ఆలయ పరిసరాలు జాతరను తలపిం చడంతో భక్తులు జై హనుమాన్, జైశ్రీరామ్ నామస్మరణతో మారుమోగాయి. ఆలయ సిబ్బంది, పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు, పోలీసు సిబ్బంది వచ్చిన భక్తులకు ఏలాంటి అసౌకర్యం కాకుండా ఏర్పాట్లను చేశారు.

# కలుకుంట్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి**

**మానవపాడు, నవంబర్ 8 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలం, కలుకుంట్ల గ్రామంలోని రైతు వేదిక వద్ద మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప మాట్లాడుతూ.. మొక్కజొన్న పంట పండించిన రైతుల నుంచి ప్రతి గింజలు కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకొని ప్రభుత్వ సూచనల మేరకు మొక్కజొన్న పంటను తీసుకురావాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఏఈఓ రాజమోహన్, మార్క్‌ఫెడ్ నాగేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సహకరించండి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**



**వనపర్తి బ్యూరో నవంబర్ 8 జనం సాక్షి**
వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. శనివారం కొత్తకోటలోని పాక్స్ వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించా లని తెలియజేశారు. వరి ధాన్యం విక్రయించ డానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాల న్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం చేసి కేటాయించిన మిల్లుకు తరలించాలని సూచించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్ మోహన్ ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ ల పేదలకు వరం : శేషరెడ్డి



**అల్లాదుర్గం నవంబర్ 8(జనంసాక్షి)**
సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి అన్నారు. శనివారం అల్లాదుర్గం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు మంజూరైన రూ.5,49,500 సిఎం రీలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని శేషారెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్,కిసాన్ సెల్ నాయకులు బేతయ్య,కాంగ్రెస్ నాయకులు కొంక శ్రీశైలం, సదా నందం,అంజాగౌడ్, సాయి బాబా, జైపాల్ ,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జనహితమే మీ అభిమతం

**ముఖ్యమంత్రి రేవంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు**



**పటాన్చెరు నవంబర్ 8(జనంసాక్షి)**
పదేండ్లు నిర్లక్ష్యం చేయబడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తూ జనహితమే అభిమతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ జుబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో రేవంత్ రెడ్డి కృషి మరువలేనిదన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చి తెలంగాణ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సన్న బియ్యం కేంద్రంవి, ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వానిది

**రేషన్ షాపులో కాంగ్రెస్ క్యారీ బ్యాగులు**
**మోడీ ఫోటో లేని క్యారీ బ్యాగులు**
**కేంద్రం నిధులు కాంగ్రెస్ ఖాతా లోకి**
**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్**








**వనపర్తి బ్యూరో నవంబర్ 8 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పౌరసరఫరాల శాఖ పంపిణీ చేస్తున్న సన్న బియ్యం వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నప్పటికీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని ప్రచారం చేసుకోవడం విడ్డూరకరంగా ఉందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపించారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కేజీ బియ్యం మాత్రమే ఇస్తుందని ఆరు పేజీలలో ఐదు కేజీలు కేంద్రం భరిస్తుందని అన్నారు. వనపర్తి మున్సిపాలిటీకి ఇటీవల డ్రైనేజీలో సిసి రోడ్ల నిర్మాణం కోసం 68 కోట్ల రూపాయలు మంజూరైన విషయం కూడా ఆయన గుర్తు చేశారు. ఈ నిధులు కూడా కేంద్రం మంజూరు చేస్తే వనపర్తి ఎమ్మెల్యే తన ఖాతాలో వేసుకుంటూ ప్రచారం చేసుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. కేంద్రము నుంచి వస్తున్న నిధులతో మాత్రమే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం బయట పెట్టకుండా మోసం చేస్తుందని అన్నారు. ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గానికి వచ్చిన నిధులు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు గా ఆయన పేర్కొన్నారు. కేంద్రం నిధులను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకొని తప్పుడు ప్రచారం చేస్తుందని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఇందిరమ్మ పథకం కింద గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 చొప్పున నిధులు చెల్లించాలని మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు.

# అమీన్‌పూర్‌లో మళ్లీ రెచ్చిపోయిన కబ్జాదారులు



శుక్రవారం రోజున తహసీల్దార్ వెంకటేష్ కబ్జాలను పరిశీలనకు వెళ్లారు. ఈ క్రమంలో తహసిల్దార్, వార్తను కవరేజ్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టు పట్ల కబ్జాదారుడు దురుసుగా ప్రవర్తించాడు. స్థానికంగా ఉన్న కబ్జాలన్నింటినీ రెండురోజుల్లో తొలగిస్తామని తాహసిల్దార్ హెచ్చరించడంతో.. తీవ్రంగా ఆగ్రహించిన శ్రీకాంత్ అనేవ్యక్తి తాసీల్దార్‌ను కింద పడేసాడు. కబ్జాదారుడు మధు మరో 10 మందితో కలిసి శనివారం తెల్లవారుజాము 3 గంటల సమయంలో 'జనంసాక్షి' జర్నలిస్ట్ విఠల్ ఇంటి గేటు దూకి ఇంట్లోకి వెళ్లి తలుపు, కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకున్నారు. వారు చూస్తుండగానే మధు మరో 10మంది కలిసి విఠల్, అతని కుటుంబ సభ్యులపై దాడి చేశారు. ఈ ఘటనలో విఠల్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో నిందితులు పారిపోతూ.. 'నిన్ను చంపకుండా వదిలిపెట్టం.. ఎప్పటికైనా మేమే చంపుతాం' అంటూ తీవ్రంగా బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శనివారం ఉదయం సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కబ్జాదారుడు మధు, అతని సోదరుడు జై, అనుచరులు నరేష్,


ధ్వంసమైన డోర్ అద్దం



వంశీ, బ్రహ్మం, శ్రీనివాస్ గౌడ్ అలియాస్ బిచ్చు గౌడ్ మరి కొందరు దాడికి పాల్పడినట్లు గుర్తించారు. వారిపై ఐపీసి 324, 326, 354,504, 506, 509 కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పటాన్‌చెరు జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌కు ఫిర్యాదు చేశారు.

## శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకున్న భక్తజనం

**- చతుర్థి పర్వదినంతో క్షేత్రం కోలాహలం**



**న్యాల్ కల్, నవంబర్ 08, (జనం సాక్షి) :**
స్వయంభూగా వెలసిన శ్రీ సిద్ధి వినాయకున్ని భక్తులు దర్శించుకున్నారు. ప్రతినెల పౌర్ణమి తర్వాత వచ్చే నాలుగవ రోజున సంకష్టహర చతుర్థి పర్వదినం శుభ సందర్భంగా భక్తులు దశాబ్దాల కాలంగా దర్శించుకోవడం ఆనవాయితీ. మండలంలోని రేజింతల్ శ్రీ సిద్ధి వినాయకున్ని శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. పర్వదినం శుభ సందర్భంగా ఆలయ ట్రస్టు భక్తమండలి, వేద పండితులు తెల్లవారుజామున్నె పార్వతి తనయుడు, చందన వదనుడు శ్రీ సిద్ధి వినాయకున్ని సర్వంగ సుందరంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక భక్తులతో పాటు బీదర్, జహీరాబాద్, నారాయణఖేడ్, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తజనం తరలివచ్చి సిద్ధి వినాయకున్ని దర్శించుకు న్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు.. ప్రత్యేక, శీఘ్ర, ఉచిత, లఘు దర్శనాలను ఏర్పాటు చేశారు. పలువురు భక్తులు పాదయాత్రగా తరలివచ్చి దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజనంతో శ్రీ సిద్ధి వినాయకునికి క్షేత్రం భక్తులతో కోలాహలంగా మారింది.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నంగునూరు, నవంబర్ 8: (జనం సాక్షి)**
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నంగునూరు, సిద్ధన్నపేట, అక్కెనపల్లి, గట్లమల్యాల, కొండంరాజుపల్లి, ఘనపురం, ఖాతా గ్రామాలలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్ కో సిద్ధిపేట సహాయ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతులతో పాటు విద్యుత్ తీగల మరమ్మత్తు పనులు చేపడుతున్నందున ఎల్‌సీ తీసుకుంటామని అన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నంగునూరు 33 కేవీ ఫీడర్ పైన ఎల్ సీ ఇస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు అందరూ సహకరించాలని కోరారు.

## ఎస్‌ఎల్‌వి ఫంక్షన్ హాల్‌లో శ్రీ సత్యనారాయణ వ్రతం

**మల్దకల్ నవంబర్ 8 (జనంసాక్షి)**
ఆదిశిలక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక ఏడాది క్రితం నిర్మించిన ఎస్‌ఎల్వీ ఫంక్షన్ హాల్ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పట్వారి అరవిందరావు కుటుంబ సభ్యులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. పేద ప్రజలకు అందు బాటులో ఉండి పలువివాహ శుభకార్యాలకు వినియోగించుకుంటున్న ఫంక్షన్ హాల్ నిర్వహణ పట్ల పలువురు అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫంక్షన్ హాల్ నిర్వహకులు పట్వారి అరవిందరావు కుటుంబ సభ్యులు నాగరాజు శర్మ, రమేష్ చారి,అనిల్ మధుసూదనాచారి,ధీరేంద్ర దాస్,బాబురావు,శశాంక దాస్, చంద్రశేఖరరావు, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,కొంకతి నరేందర్,వెంకటన్న, శ్రీనివాసులు,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తథ్యం

- కొల్చారం మండల జడ్పీటిసి మాజీ సభ్యురాలు మేఘమాల సంతోష్ కుమార్



**మెదక్, నవంబర్ 8 (జనం సాక్షి):**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత గెలుపు తత్యమని కొల్చారం మండలం జడ్పిటిసి సభ్యురాలు మాజీ విశ్వాసం వ్యక్తం చేశారు. తాము వారం రోజుల నుండి ప్రచారంలో ఉన్నామని ప్రజల నుండి టిఆర్ఎస్ పట్ల అపూర్వ స్పందన వస్తుందని దివంగత నేత జూబ్లీహిల్స్ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని ఇక్కడి ప్రజలు ఆ విషయం మరిచిపోలేదని ప్రజలందరూ తప్పకుండా టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేశామని తమతో అన్నట్లు వారు అన్నారు పోయిన సంవత్సరం ఎంత మెజారిటీ వచ్చిందో అంతకంటే ఎక్కువ ఈసారి మెజారిటీ వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారతీయ జనతా పార్టీని నమ్మడం లేదని గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నడిచిన 10 సంవత్సరాల తెలంగాణకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే మాట వాస్తవం కాదా అని అన్నారు తమను నమ్ముకున్న టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ సతీమణి తప్పకుండా గెలిపిస్తామని అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దాదాపు 10,15 రోజుల నుండి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తప్పకుండా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచి తీరుతుందని భీమా వ్యక్తం చేశారు.

## ముగిసిన 11వ జోనల్ మీట్



**మెదక్, నవంబర్ 8 (జనం సాక్షి):** గత మూడు రోజులుగా మెదక్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో జరుగుతున్న రాజన్న సిరిసిల్ల జోనల్ స్థాయి గేమ్స్ ముగింపు కార్యక్రమానికి మెదక్ డీస్పీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు,గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రిన్సిపాల్ లు పద్మావతి,సత్యవతి,అనురాధ, సంధ్యారాణి,వర్గల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల పిఈటీలు, పీడీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి

**అధికారులతో కలిసి ప్రజాబాట కార్యక్రమం**

**జడ్చర్ల, నవంబర్ 8 (జనంసాక్షి):** వార్డుల్లో సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం వార్డులోని అయోధ్య నగర్, టీచర్స్ కాలనీ, విద్యానగర్‌లో విద్యుత్తు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు అధికారులతో కలిసి పలు సూచనలు, సలహాలు అందించారు. కాలనీలో ప్రధాన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావా లని కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమం లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, కాలనీ వాసులు రాజేష్ గౌడ్, జానకి రాములు, కృష్ణయ్య, మురళి, వెంకటేష్, అజయ్, కిరణ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.



# గాంధీ సెంటర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ధర్నా

- కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు
- దుమ్ము ధూళితో ప్రయాణికుల ఇబ్బందులు



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 08 :** చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం స్థానిక వ్యాపారస్తు లు, పట్టణ ప్రజలు బ్రిడ్జిపై ఆందోళన నిర్వహిం చారు.

అరగంట పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేర్యాల ఏఎస్ఐ నవీన్ కుమార్ పోలీస్ సిబ్బందితో చేరుకొని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గత రెండు సంవత్సరాలుగా గాంధీ సెంటర్ వద్ద సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుం డడంతో కనీసం నీరు కొట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో కంకర రాళ్లు దుమ్ము దూళితో వ్యాపారస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చరిత్ర కలిగిన గాంధీ సెంటర్ ను నిర్వీర్యం చేస్తూ బ్రిడ్జి పొడవును పెంచడంతో పోచమ్మ వీధి- కడవెరుగు రోడ్డు వెళ్లే దారులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తాను సుందరీకరణ చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా సాగు తున్న పనుల పట్ల ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మద్దతు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

- గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

**రేవల్లి, నవంబర్ 08 (జనంసాక్షి)**
స్థానిక ఎమ్మార్సీ గోపాల్ పేట్ మండల విద్యాశాఖ తరపున ఏదుల, గోపాలపేట మండల హై స్కూల్ విద్యార్థులకు టీ షాట్ -టీఎస్ జిహెచ్ఎంఏ ఆధ్వ ర్యంలో ఉపన్యాస వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వ హించారు. మండలంలో వ్యాసరచనలో మొదటి బహుమతి కే. గంగ కేజీబీవీ గోపాల్ పేట్, రెండో బహుమతి కే. మమత జెడ్పిహెచ్ఎస్ బుద్ధారం, మూడో బహుమతి ఆర్.నారాయణమ్మ జెడ్పి హెచ్ఎస్ పోలికే పహాడ్, విద్యార్థులు గెలుపొం దారు. ఉపన్యాస పోటీలలో మొదటి బహుమతి భారతి జెడ్‌పిహెచ్ఎస్ బుద్ధారం, రెండవ బహుమతి చందన జెడ్‌పిహెచ్ఎస్ ఏదుట్ల, మూడో బహుమతి కాసిం జెడ్ పి హెచ్ ఎస్ పోలికేపాడు, క్విజ్ పోటీలలో మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ బుద్ధారం, రెండో బహుమతి జెడ్‌పిహెచ్ఎస్ పోలికే పహాడ్, విద్యార్థులు గెలుపొందారు.

**ఏదుల మండలంలో....**
వ్యాసరచనలో మొదటి బహుమతి సజిత జెడ్ పి హెచ్ ఎస్ చెన్నారం, రెండవ బహుమతి గణేష్ జెడ్పిహెచ్ఎస్ ఏదుల, ఉపన్యాస పోటీలలో మొదటి బహుమతి జీవిత జడ్పిహెచ్ఎస్ చెన్నారం, రెండో బహుమతి భాస్కర్ జెడ్పిహెచ్ఎస్ ఏదుల, క్విజ్ పోటీలలో మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ చెన్నారం, రెండో బహుమతి జడ్పిహెచ్ఎస్ ఏదుల స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఏదుట్ల ప్రధానోపాధ్యా యులు వేణాచారి, బుద్ధారం ప్రధానోపాధ్యాయులు భాస్కర్ నాయక్, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా ఈశ్వరయ్య పిఎస్ ఎదుట్ల ఎస్జిటి, భాస్కర్ పిఎస్ గోపాల్పేట ఎస్జీటీ, సిఆర్పిలు చంద్రశేఖర్, నిర్మల, అమృత కార్యక్రమ నిర్వాహకులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల నుంచి హై స్కూల్ విద్యార్థులు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కన్నకొడుకే కాలయముడై..

**మద్యం మత్తులో తల్లిని హత్య చేసిన కుమారుడు**

**టేక్మాల్, నవంబర్ 8 (జనం సాక్షి)**
మద్యం మత్తులో కన్న తల్లినే హత్య చేసిన కుమారుడు. ఈ సంఘటన టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వేల్పుగొండ గ్రామానికి చెందిన మోహన గారి సత్యమ్మ(60) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేది. అతని కుమారుడు సుదర్శన్ (44) మద్యానికి బానిసై రోజు మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండేవాడు. సుదర్శన్ మద్యానికి బానిస కావడం తరుచూ గొడవ పడుతుండటంతో ఆయన భార్య, పిల్లలతో కలిసి గత నాలుగేళ్ల క్రితమే పుట్టింటికి వెళ్లిపోయింది. నిత్యం మద్యం సేవించి రావడం తల్లిని డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు. ఈ క్రమంలో శనివారం



మద్యం మత్తులో తల్లితో గొడవ పడ్డాడు. తల్లి పేరు మీద ఉన్న భూమి తన పేరుపై మార్చడం లేదన్న ఉద్దేశంతో రోకలి బండతో తల్లిపై విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేసినట్లు తెలిసింది. మా అమ్మ చనిపో యింది అంటూ అందరిని నమ్మించే ప్రయత్నం చేశాడు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సత్యమ్మ మృతదేహం పడి ఉండడంతో స్థానికులు, బంధువులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. తల్లి పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద మార్చమని అడిగితే తల్లి నిరాకరించడంతో ఈ హత్యకు పూనుకున్నట్లు తెలిసింది. కూతుళ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై రాజేష్ తెలిపారు. సత్యమ్మకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు







**నంగునూర్, నవంబర్ 8 (జనం సాక్షి)**
మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కోసి మిఠాయిలు పంచుకుని తిన్నరు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య లతో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పదంలో నడుపడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు ఆశీర్వదించాలని అని అన్నారు. చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, బాగు శ్రీకాంత్, గౌరబోయిన సంపత్,రాగుల కృష్ణ, రాగుల కనకయ్య, సందెబోయిన తిరిపతి, సీచ్ బాల య్య, భాస్వరాజ్ రాములు,తుపాకుల శ్రీనివాస్, దేవుల పల్లి శ్రీకాంత్, అనుముల జైపాల్ రెడ్డి, పంగ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,ఆరెపల్లి సురేష్,ముక్కెర లింగం ,గౌరబోయిన రాజు, బడే సాంబయ్య,మ్యాక రజినీకాంత్ ఆదిమూలం మైసయ్య, జెల్ల పోచయ్య,ఆడెపు ఆనందం, దేవులపల్లి శంకర్ రాజయ్య,లు పాల్గొన్నారు.

**సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు**



**కృష్ణ, నవంబర్ 8 (జనం సాక్షి):** కృష్ణ మండలం మండ లం మురహరి దొడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాకేష్ ముదిరాజ్ హైదరాబాద్‌కు ,వేల్లి హైటెక్స్ ఫంక్షనాల్లో శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డినీ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



**అట్టహాసంగా సీఎం జన్మదిన వేడుక**

**పాపన్నపేట, నవంబర్ 8 (జనంసాక్షి):**
మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద కేకు కట్ చేశారు. అనంతరం ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మరివిట్టల్,నాగరాజు,జకరియా,ఇసాక్,సత్యానందం,స లీమ్ తదితరులు పాల్గొన్నారు.

**పేటలో సిఎం జన్మదిన వేడుకలు**

**నారాయణపేట నవంబర్8(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివియర్ భవన్‌లో ముఖ్యమంత్రి పుట్టినరోజును నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి.వేణుగోపాల్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్టివో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిముద్ ఖురేషి,మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు రహమాన్ చాంద్,పోర్ల మైనొద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ మనోజ్,అఖిల్ రెడ్డి,కార్తీక్, పల్లా అనిల్,బండి అనంద్,సిద్ధన్ లక్ష్మణ్,జనార్ధన్, బస్సప్ప, రామ్ గోపాల్, జనార్ధన్ గౌడ్,అఖిల్ ,రవి గౌడ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**బెజ్జంకి,నవంబర్08,(జనం సాక్షి):**
మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆనందోత్సవాలతో టపాసులు పేల్చి,స్విట్స్ పంపిణీ చేశారు. అనంతరం రత్నాకర్ రెడ్డి మాట్లడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**వీపనగండ్ల, నవంబర్ 9 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

**ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం**

**యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నాని బాబు**

**చేర్యాల నవంబర్ 08 (జనంసాక్షి):**
ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు అన్నారు. చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు, ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, ఉడుత బాలరాజు, ఎండి నాజర్, తుమ్మలపల్లి సంతోష్, కలీం పాషా, తోకల రాజు పాల్గొన్నారు.





## సీఎంని కలిసిన గౌరీరెడ్డి శ్రీధర్ రెడ్డి

**సంగారెడ్డి నవంబర్ 08 (జనం సాక్షి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం హైదరాబాదులో ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్ గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎంను ఘనంగా సన్మానించారు.

## అమీన్‌పూర్‌లో మళ్లీ రెచ్చిపోయిన కబ్జాదారులు

శుక్రవారం రోజున తహసీల్దార్ వెంకటేష్ కబ్జాలను పరిశీలనకు వెళ్లారు. ఈ క్రమంలో తహసిల్దార్, వార్తను కవరేజ్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టు పట్ల కబ్జాదారుడు దురుసుగా ప్రవర్తించాడు. స్థానికంగా ఉన్న కబ్జాలన్నింటినీ రెండురోజుల్లో తొలగిస్తామని తాహసిల్దార్ హెచ్చరించడంతో.. తీవ్రంగా ఆగ్రహించిన శ్రీకాంత్ అనేవ్యక్తి తాసీల్దార్‌ను కింద పడేసాడు. కబ్జాదారుడు మధు మరో 10 మందితో కలిసి శనివారం తెల్లవారుజాము 3 గంటల సమయంలో 'జనంసాక్షి' జర్నలిస్ట్ విఠల్ ఇంటి గేటు దూకి ఇంట్లోకి వెళ్లి తలుపు, కిటికీ అద్దాలు ధ్వంసం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకున్నారు. వారు చూస్తుండగానే మధు మరో 10మంది కలిసి విఠల్, అతని కుటుంబ సభ్యులపై దాడి చేశారు. ఈ ఘటనలో విఠల్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో నిందితులు పారిపోతూ.. 'నిన్ను చంపకుండా వదిలిపెట్టం.. ఎప్పటికైనా మేమే చంపుతాం' అంటూ తీవ్రంగా బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శనివారం ఉదయం సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కబ్జాదారుడు మధు, అతని సోదరుడు జై, అనుచరులు నరేష్, వంశీ, బ్రహ్మం, శ్రీనివాస్ గౌడ్ అలియాస్ బిచ్చు గౌడ్ మరి కొందరు దాడికి పాల్పడినట్లు గుర్తించారు. వారిపై ఐపీసి 324, 326, 354,504, 506, 509 కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పటాన్‌చెరు జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌కు ఫిర్యాదు చేశారు.

# కపాస్ కిసాన్ యాప్‌తో రైతులకు తిప్పలు



సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన దిగారు. శనివారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద రైతులు నిరసన ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ ఎస్, కాంగ్రెస్, సిపిఎం తదితర పార్టీలు మద్దతు తెలుపుతూ రైతులతో పాటు ఆందోళనలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాలతో ఇప్పటికే పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. సీసీఐ కొనుగోలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని కొత్త పద్ధతిని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కపాస్ కిసాన్ యాప్ తోలగించి స్లాబ్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని అన్నారు. రైతులకు స్లాట్ విధానం తెలియకపో వడం, రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేకపోవడం, ప్రతి సర్వే నెంబర్‌కు ఒకసారి స్లాబ్ బుక్ చేయడం ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 7 క్వింటాళ్ల నిబంధన తొలగించి ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలన్నారు తేమశాతాన్ని 12 నుండి 18 శాతానికి పెంచాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మొండివైఖరి అవలంబిస్తే రాబోయే రోజుల్లో రైతుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమం లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు రామ్ రెడ్డి,పాండు,సంగమేశ్వర్ మాసూద్ పటేల్, రసూల్ పటేల్, బిఆర్ఎస్ నాయకులు శశి కుమార్, శివశంకర్, ఎడ్ల శంకర్, రమేష్, ప్రభు, చిట్కుల వెంకటేశం , గడ్డం భాస్కర్, ఆనంద్, విటల్, కాంగ్రెస్ నాయకులు నగేష్, రహీమ్,రుద్ర కృష్ణ,రేగోటి నరేష్, శంకరయ్య మహేష్ కురుమ పాల్గొన్నారు.